www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
19 నవంబర్ 2023

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



3 లో

## తెలుగుదేశంతోనే రాజకీయ జీవితం

# బీఆర్ఎస్ వస్తే మహిళలు ఇస్తే పుస్తెలు అమ్ముకోవాల్సిందే

బండిరమేష్ ● అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

● ప్రజా సమస్యలను తీర్చేలా కాంగ్రెస్ మేనిఫెస్టో ● సంపన్న వర్గాలు, కాంగ్రెస్ పార్టీ ఒక్క వరం ఇవ్వండి





**కూకట్ పల్లి,విశాలభారతి:**

టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలు పుస్తెలు అమ్ముకోవాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంటుందని కూకట్పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ సూచించారు. చెట్టు పేరు చెప్పుకొని సీఎం కేసీఆర్ కాయల అమ్ముకున్న చందంగా ఆయన పరిపాలనని ఉందని ఎద్దేవా చేశారు. అల్లాపుర్ డివిజన్ గాయత్రి నగర్ తులసి నగర్ లక్ష్మి నగర్ బోరబండ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ కుటుంబాలు బీఆర్ఎస్ హయాంలో లో నియంతా పాలనా కొనసాగుతోందని, ఇంకా ఎన్నాళ్లు ఇక మేము భరించలేము, మేము సైతం అంటూ కాంగ్రెస్ బాటలో నడిస్తాం, గేటెడ్ కమ్యూనిటీ ల సమస్యలు తీర్చడానికి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని స్థానిక ఓటర్లు తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన అల్లాపూర్ డివిజన్ మైనారిటీలు**

అల్లాపూర్ డివిజన్ నుండి అబ్దుల్ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ యువకులు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ చెప్పిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని వివిధ కాలనీలలో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజలు మిగతా 2లో



## అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి...!

అవతల పార్టీల మాటలు విని ఆగం కావద్దు

కారు గుర్తుకే ఓటేద్దాం అభివృద్ధి కి పట్టం కడుదాం

ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి గాంధీకి అడుగడుగునా అపూర్వ స్వాగతం

మంగళ హారతుల పట్టి స్వాగతం పలికిన మహిళలు

అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం

ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం బిఆర్ఎస్ శ్రేణులు

2



## కెసిఆర్ హయాంలో ఉద్యోగాలు రావు ఉపాధి లేదు

● కాంగ్రెస్ మ్యానిఫెస్టో అందరికు న్యాయం చేస్తుంది

● కోట నీలిమ

5



## డబ్బులు పంచుతూ పోలీసులకు దొరికిన బిజెపి అభ్యర్థి అనుచరులు

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిదిలోని చింతల్ లో అఖిల్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి లక్ష రుపాయల నగదును ఒక్కో కవర్ లో 5000 నగదుచొప్పున ఓటర్లకు పంచుతున్న నిందితున్ని బాలనగర్ ఎస్ఓటి పోలీసులు పట్టుకున్నారు. స్థానికంగా ఉన్న సమ్మక్కసారక్క క్రషర్ మిషన్ లో ఉద్యోగిగా చేస్తున్న అఖిల్ కుత్బుల్లాపూర్ జిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అనుచరుడు.. ఓటర్లను ఓటుకు 5వేల నగదు ఇచ్చి ప్రలోభాలకు గురిచేస్తున్న బిజెపి పై స్థానికులు మండిపడుతున్నారు. బిజెపి అభ్యర్థి అనుచరుడు అఖిల్ ను అరెస్ట్ చేసి కవర్ లో పంచడానికి రెడిగా ఉన్న అమౌంట్ ను సీజ్ చేసి జీడమెట్ల పోలీసులకు అప్పగించారు ఎస్ఓటి పోలీసులు..కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## పీర్జాదిగూడ పార్క్ స్థలంలో యథేచ్ఛగా బీఆర్ఎస్ పార్టీ సభ

ఉన్నతాధికారులకు కాంగ్రెస్ ఫిర్యాదు ● కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి

**మేడిపల్లి,విశాలభారతి:**

ఎన్నికలలో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అధికారులు అధికార పార్టీపై ప్రేమ పూర్వకంగా చూస్తున్నాట్లుగా వ్యవహరిస్తున్నారని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. ఈ మేరకు శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ పీర్జాదీగూడ మిగతా 2లో



## బీఆర్ఎస్ వస్తే మహిళలు ఇస్తే

# పుస్తెలు అమ్ముకోవాల్సిందే

▶▶ మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, కూకట్పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. సోనియాగాంధీ చెప్పిన ఆరు గ్యారంటీలకు యువత ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ, మహిళా అధ్యక్షరాలు భారతమ్మ యూత్ ప్రెసిడెంట్ పల్లపు వేణు కనకయ్య, రమేష్, శ్రీనివాస్, భాస్కర్, నవీన్, అబ్దుల్ తోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు సిద్ధిక్, ముక్తార్, మోహిన్, అన్వర్, అజీమ్, ఖలీల్,ఆసిఫ్,ఇస్మాయిల్, ఇర్ఫాన్, ఖాదర్, మార్టిన్ ఇమ్రాన్, అహమ్మద కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సోనియా చొరవ... కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు**

తెలంగాణ రాష్ట్ర నిచ్చి తల్లిగా మిగిలిన సోనియా గాంధీ చొరవ, కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాలు,మేనిఫెస్టోతో పాటు ఇతర అంశాలు కాంగ్రెస్ అధికారం లోకి తీసుకువచ్చేందుకు కలిసి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మరో వైపు స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.హైదరాబాద్ అభివృద్ధి అంటే వర్షం వస్తే ఇండ్లు మునగడం, నాలాలలో పడి ప్రాణాలు కోల్పోవడం, పిల్లలను వీధి కుక్కలు వెంటాడి ప్రాణాలు తీయడం,చెరువులను కబ్జా చేయడమేనాని ప్రశ్నించారు. ఇంట్లో నుండి బయటికి వస్తే ట్రాఫిక్ సమస్యలు, ఇంట్లో కీ వెళ్ళితే మౌలిక వసతులు లేవని, టాక్సీ రూపంగా చెల్లించిన రుసుముతో తెలంగాణ లో కేసీర్ ప్రభుత్వనీ, దేశములో మోదీ దోసుకుంటునారని అపించారు. బీజేపీ బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందంని పసిగట్టిన ప్రజలు,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని ఆశిస్తున్నారని స్పష్టం చేశారు.




# పీర్జాదిగూడ పార్క్ స్థలంలో యథేచ్ఛగా బీఆర్ఎస్ పార్టీ సభ

▶▶ మొదటిపేజీ తరువాయి

నగర పాలక సంస్థ పరిధిలో శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని 24వ డివిజన్ మారుతినగర్ లోని పార్క్ స్థలంలో ఏలాంటి అనుమతులు లేకుండా సమావేశా నిర్వహించారు.దీనిపై స్థానిక ఫ్లైయింగ్ స్క్వాడ్ రత్నంరాజును వివరణ కోరగా పార్క్ స్థలంలో సమావేశం ఏర్పాటుపై తమ వద్ద ఏలాంటి అనుమతులు లేవని తెలిపారు.అనుమతులు లేకుండా నిర్వహించిన సమావేశంపై ఏలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నిస్తే తమ పరిది కాదని ఎదైన ఉంటే రిటర్నింగ్ అధికారిని అడగాలని సూచించారు.కీసర అర్వోను వివరణ కోరగా... దర్యాప్తు చేసి కేసు నమోదు చేయాలనిస్థానిక అధికారులకు తెలిసినట్లు సమాచారం.అధికారుల వ్యవహార శైలి చూస్తుంటే ఎవరి పక్షాన పనిచేస్తున్నారో అర్థం కావటంలేదనీ,దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని రవి తెలిపారు.





# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి...!

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు పలికారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. శనివారం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో లోని మదిన గూడ,రామకృష్ణ నగర్, మైత్రి నగర్,హుడా కాలనీలలో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్, ఆరేకాపూడి గాంధీతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు .ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్,కేటీఆర్ ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నామన్నారు. ప్రజలనుంచి స్వచ్ఛందంగా వస్తున్న స్పందనను చూసి అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా సీఎం కెసిఆర్ మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డు దారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూర దృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యమ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని ,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మారావు గౌడ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వరికుప్పల శ్యామ్

**హైదరాబాద్,విశాలభారతి:**

సికింద్రాబాద్ నియోజకవర్గంలో భారీ ప్రజాధరణ కలిగిన పద్మారావు గౌడ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వరికుప్పల శ్యామ్ పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారంతోపాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని కొనియాడారు. శనివారం సాయంత్రం కేటీఆర్ రోడ్ షోను పురస్కరించుకొని మరో నేత ఆర్కే భూపాల్ తో కలిసి మాణికేశ్వర్ నగర్ నుండి మహిళలతో భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా పద్మారావు గౌడ్ కు ప్రజల నుంచి మంచి స్పందన ఆదరణ లభిస్తుందన్నారు. మాణిక్యేశ్వర్ నగర్ బస్తీ నుండి అత్యధికంగా మెజార్టీ ఇచ్చి పద్మారావు గౌడ్ తో బస్తి హాస్పిటల్ ను నిర్మించుకుంటామని తెలిపారు.





# తెలుగుదేశంతోనే రాజకీయ జీవితం

### తలసాని ● అధికారం ఎవరికి శాశ్వతం కాదు

**సనత్ నగర్ ,విశాలభారతి:**

తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక తారక రామారావు ను ఎప్పటికీ మరువలేనని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు, శనివారం అమీర్ పేట డివిజన్ లోని SR నగర్ కు చెందిన కమ్మ వారి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన బోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అమీర్ పేట లోని సత్యం దియేటర్ వద్ద NTR విగ్రహం ఏర్పాటు చేయాలని కోరగా, స్పందించిన ఆయన తప్పకుండా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎంతో సేవ చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. నేడు అధికారంలో ఉన్నామని వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం సరికాదన్నారు. వన బోజనాల సందర్భంగా అందరూ ఒక దగ్గర చేరి సంతోషంగా గడపటం పట్ల మంత్రి నిర్వహకులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, మధు సూధన్, రమేశ్, కిషోర్, టిల్లు, సాయి, బుచ్చి బాబు పాల్గొన్నారు.





# బీఎస్పీలో చేరికల జోరు

### నీలం మదకు మద్దతుగా చేరికలు

**పటాన్ చెరు-విశాలభారతి:**

పటాన్ చెరు నియోజకవర్గం బీఎస్పి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా వివిధ పార్టీల నుండి బహుజన్ సమాజ్ పార్టీలో జోరుగా చేరికలు కొనసాగుతున్నాయి. నీలం మధు ముదిరాజ్ ఓవైపు జోరుగా ప్రచారం కొనసాగిస్తునే, మరో వైపు పిఎస్పీలో వివిధ పార్టీల నుండి నాయకులు కార్యకర్తలను చేర్పించుకుంటున్నారు. చేరికలతో నియోజకవర్గంలో బీఎస్పీకి బలం పెరుగుతోంది. ఇందులో భాగంగా జిన్నారం మండలం ఊట్ల గ్రామం నుండి బీజెపి గ్రామ అధ్యక్షులు కర్రే రామ కృష్ణ, జిన్నారం మండల బీజెపి పార్టీ కోశాధికారి వీరేష్ చారీ, మండల పార్టీ నాయకులు ప్రదీప్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, అరుణ్ కుమార్, సత్యనారాయణ, వెంకటేష్, బన్నీ ముదిరాజ్ బీఎస్పి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని నీలం మధు బీఎస్పీ కండువాలను కప్పి ఆహ్వానించారు.

# నజియా సుల్తానాకు ఐసిఎఐ ఇంటర్నేషనల్ రిసెర్చ్ అవార్డ్

### గతంలో పలు అవార్డ్స్ పలువురు శుభాకాంక్షలు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

ఉస్మానియా విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నజియా సుల్తానా ప్రతిష్టాత్మక ఇన్ స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా అవార్డును కైవసం చేసుకున్నారు.ఎకనామిక్స్ కేటగిరీలో వెండి పతకాన్ని ఆమె దక్కించుకున్నారు. "స్వయంఆధారిత ఆర్థిక వ్యవస్థను సృష్టించడానికి ఇన్నోవేటివ్ ఎంటర్ప్రైజెస్‌ను ఇంక్యుబేటింగ్ చేయడంలో సపోర్టివ్ పాలసీ ఇంటర్‌వెన్షన్" అనే ఆమె పరిశోధనా పత్రానికి గాను నజియా కు ఈ అవార్డు దక్కింది. ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా తన ఇంటర్నేషనల్ రీసెర్చ్ అవార్డ్స్ 2023ని అక్టోబర్ 19న దుబాయ్‌లో నిర్వహించింది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకుల నుండి 162 ఎంట్రీలు వచ్చాయి. 15 పరిశోధన పత్రాలను అంతర్జాతీయ పరిశోధన జ్యూరీ ఎంపిక చేసింది. ఫైనాన్స్, అకౌంటింగ్, ఆడిటింగ్, ఎకనామిక్స్ మరియు టాక్సేషన్ అనే 5 కేటగిరీలలో కాంస్యం, వెండి, బంగారు 3 అవార్డులు అందించారు. 2022 సం, లో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ టీచర్స్ అవార్డ్, గత సెప్టెంబర్ నెలలో ఐసిఎస్ఎస్ఆర్ మెజార్ రిసెర్చ్ ప్రాజెక్టు సొంతం చేసుకున్నారు. ఐసిఎఐ ఇంటర్నేషనల్ రిసెర్చ్ అవార్డ్ 2023, ప్రస్తుతం నజియా ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ క్యాబ్ కోఆర్డినేటర్ గా సేవాలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె కోఠి ఉమెన్స్ కళశాల కామర్స్ విభాగం లో పనిచేస్తున్నారు.పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రశంసించారు. ఈ అవార్డ్ తన బాధ్యతను మరింత పెంపొందించినట్లు ఆమె చెప్పారు.







# తెల్లాపూర్ మున్సిపాలిటీలో కాట రోడ్ షో

### ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు ● కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో చేరికలు

**పటాన్ చెరు-విశాలభారతి**



పటాన్ చెరువు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహించారు. వెలిమెల నుండి బయలుదేరి సందుగూడెం, ఈదుల నాగులపల్లి, కొల్లూరు గ్రామాలలో నిర్వహించిన ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ప్రజలు కాట శ్రీనివాస్ గౌడ్ కు ఘన స్వాగతం పలికారు. కాట శ్రీనివాస్ గౌడ్ ప్రచారానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో వెలిమెల గ్రామం కురుమ సంఘం సభ్యులు, ఈదుల నాగులపల్లి నారాయణ చారి బృందం, సందుగూడలోని వడ్డెర సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.





# కాంగ్రెస్ పార్టీ వస్తుంది అందరికీ అండగా ఉంటుంది

### గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో కార్పొరేటర్ అజయ్ యాదవ్

**బోడుప్పల్,విశాలభారతి:**

బోడుప్పల్ మున్సిపాలిటీ అశోక్ నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమానికీ ముఖ్య అతిధిగా హాజరైన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్. ఇంటింటికీ తిరిగి ప్రజలతో ముచ్చటించిన ఆయన 10 సంవత్సరాలలో మేడ్చల్ కి మల్లారెడ్డి చేసిందేమి లేదని , ప్రజల బాగోగు కోసం ఎప్పుడు ఆలోచించలేదని అన్నారు , కాంగ్రెస్ పార్టీ వస్తుంది తప్పకుండ మీ అందరికి అండగా ఉంటుంది అన్నారు.



# ఆరో వార్డులో లాస్యనందిత పాదయాత్ర

## బీఆర్ఎస్ కే తమ ఓటు అని నినదించిన జనం

**కంటోన్మెంట్,విశాలభారతి:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రతి వార్డులోనూ గులాబీజెండా రెపరెపలాడుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత కోసం జనమంతా నడుం బిగించారు. లాస్యనందితను గెలిపించుకుంటామంటూ తీర్మానాలు చేస్తున్నారు. ఈ మేరకు ఆరోవార్డులో బీఆర్ఎస్ నేతలు ప్రచారం నిర్వహించారు. బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ తో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత పాదయాత్ర చేపట్టారు. బోయిన్ పల్లి మహాత్మ నగర్, భవానీ నగర్ కాలనీ, సీతారాంపురం, సంతోష్ పురి కాలనీ, సాయిబాబా కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా జనమంతా లాస్యనందితకు ఘనస్వాగతం పలికారు. పూలవర్షం కురిపించి, ఘనంగా సత్కరించారు. స్వీట్లు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అడుగడుగునా అడ్డం పడుతోంది బీజేపీయేనని లాస్యనందిత మండిపడ్డారు. కంటోన్మెంట్ ప్రజల నీటిబకాయిలను రద్దు చేసిన ఘనత కేసీఆర్ సర్కారుదేనన్నారు. కంటోన్మెంట్ అభివృద్ధి ఆగిపోకూడదంటే గులాబీజెండానే గెలవాలన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాబట్టి కంటోన్మెంట్ లోనూ గులాబీపార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని లాస్యనందిత కోరారు. పాదయాత్ర సందర్భంగా జనమంతా లాస్యనందితకు జై కొట్టారు. అభివృద్ధి పథకాల బీఆర్ఎస్ కే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రలో బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, సీనియర్ నాయకులు దీనానాథ్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, నరేశ్, క్రిష్ణ, బాబు, జయరామ్ పాల్గొన్నారు.




## వ్యక్తిగతం నుంచి వ్యవస్థగా మార్చడమే

# రావిశాస్త్రి రచనల ఉద్దేశ్యం

## ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్య

**శేరిలింగంపల్లి - విశాల భారతి**

ప్రజలు సమాజంలో ఆత్మన్యూనతతోను, పిరికితనంతోను బతికేలా చేయడంలో ఆధిపత్య భావజాలమే ప్రధాన కారణమని, దాన్ని పోగొట్టుకోవాలంటే ఒంటరితనంతో జీవించడం కంటే వ్యక్తిగా కంటే వ్యవస్థగా జీవించడం వల్లనే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ప్రబోధించడమే లక్ష్యంగా రావిశాస్త్రి తన రచనలన్నింటినీ కొనసాగించారని హెచ్ సి యు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎం.ఏ.తెలుగు విద్యార్థుల అధ్యయనంలో భాగంగా శనివారం రావిశాస్త్రి 'అల్పజీవి' నవల విద్యార్థి సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అల్పజీవి నవల ద్వారా రావిశాస్త్రి రచనాశిల్పం, వస్తువు, పాత్రలు, మనస్తత్వ చిత్రణ, నామౌచిత్యం, భావజాలం వంటి అనేక కోణాల్లో పత్రాలు సమర్పించవచ్చని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వివరించారు. నన్నయ్య, పాల్కురికి సోమన, తిక్కన, ఎర్రన, శ్రీనాథుడు, పెద్దన, శ్రీకృష్ణదేవరాయలు, మొల్ల, కాళోజీ మొదలైన పేర్లతో వివిధ గ్రూపులుగా వర్గీకరించుకొని విద్యార్థులు సదస్సులో పత్రాలు సమర్పించారు. అశ్విని, దుర్గాభవాని, నవ్య, శాంతా సిన్హా,నివేదిత, శ్రీలత, రమేష్, వెంకటాద్రి, అనిల్, తేజేశ్వరరావు, కుమార్ రాజా, అంజి,రాకేష్ తదితరులు పత్రాలు సమర్పించారు. సదస్సు నిర్వహణ, పత్రసమర్పణ, సమయపాలన, చర్చలు చేయడం, ప్రశ్నలు, దానికి చెప్పే వివరణలు ,,సమాధానాలు వంటి అనేక అంశాలను ఈ సదస్సు వల్ల తెలుసుకోగరిగామని విద్యార్థులు పేర్కొన్నారు. ఇటువంటి సదస్సులు తమలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తాయని, తమలో ఆత్మవిశ్వాసం కలిగిస్తాయనీ, విస్తృతమైన అధ్యయనాసక్తిని కలిగిస్తాయని సదస్సులో పాల్గొన్న విద్యార్థులు అభిప్రాయపడ్డారు.






# ప్రజాసేవ చేసే నాయకుడికే అవకాశం ఇవ్వండి

## భర్త మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు కోసం సతీమణి మమతా రెడ్డి ప్రచారం

**విశాలభారతి,హైదరాబాద్:**

ప్రజల కోసం, ప్రజా సేవ చేసే నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డిని మీ బిడ్డగా ఆశీర్వదించి, ఒకసారి అవకాశం ఇవ్వాలని మల్కాజిగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి కోరారు. మల్కాజిగిరి చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మల్కాజిగిరి నుండి ఆనంద్ బాగ్ వరకు ఉన్న చికెన్ షాప్ లకు వెళ్లి కరపత్రాల పంపిణీ చేసి, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మరి మమతారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అభివృద్ధితోపాటు, అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని, మరిన్ని సంక్షేమ పథకాల అమలుపరిచేందుకు రానున్న ఎన్నికల లో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి, బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి రాజు, విజయ్, అజయ్ గౌడ్, రాజేష్, యాప్రాల్ శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, సుందర్, కన్నా యాదవ్, నరేందర్ రెడ్డి, సోయల్, ఇదాయత్, ఖాసీం భాయ్, రజనీకాంత్ పాల్గొన్నారు.





# జీడిమెట్ల ఇండస్ట్రీ లోని వివిధ కంపెనీలలో ప్రచారం నిర్వహించిన బొమ్మ ఎల్లా గౌడ్

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:**

తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం గౌరవ అధ్యక్షులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పిలుపుమేరకు టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములన్న ఆదేశాన సారంగా టిపియుఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ బొమ్మ ఎల్లా గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కెపి వివేకానంద గౌడ్ కి మద్దతుగా జీడిమెట్ల ఇండస్ట్రీ షాపూర్ నగర్ లోని వివిధ కంపెనీలలో కార్మికులను కలిసి కారు గుర్తుకు ఓటేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎల్లా గౌడ్ మాట్లాడుతూ పరిశ్రమలకు హాలిడే లేకుండా నిరంతర విద్యుత్తును అందిస్తూ పరిశ్రమలో నిరంతరం నడిచే విధంగా దోహదం చేస్తూ కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. అలాగే అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేస్తూ ప్రైవేట్ సెక్టార్లలో కూడా ఎన్నో కంపెనీలను పెట్టుబడులను తీసుకువచి తెలంగాణ లోని యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగుపడే విధంగా చేయడం జరిగింది. స్కిల్ ఉండి ఇండస్ట్రీ స్థాపించాలనే ఆలోచన ఉన్న ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నటువంటి వెనుకబడిన తరగతుల యువతకు, మహిళలకు, సబ్సిడీ లోన్ సందిస్తూ పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా వారికి చేదోడు వాదోడుగా ఉండడం జరుగుతున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిపియుఎస్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇంచార్జ్ బివి రమణయ్య, టిపియుఎస్ నాయకులు సాయి, మురళి ,చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు





# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజలు

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:**

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.



# జోరుగా బండి రమేష్ ఎన్నికల ప్రచారం

**విశాల భారతి, కూకట్ పల్లి:**

కెపిహెచ్బిలో శనివారం సాయంత్రం కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనికి పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను బండి రమేష్ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలని పంపిణీ చేశారు పాదయాత్ర తో పాటు ఓపెన్ టాప్ జీప్ లో ర్యాలీగా ఫోరం మాల్ 6 వ ఫేస్ భగత్ సింగ్ నగర్ ఫేస్ టు సాయి నగర్ మీదుగా సాగింది ప్రచారంలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఎంఐజీలో నీలం మధు ముదిరాజ్ ప్రచారం

## బీఎస్పిలో చేరిన యువకులు

**పటాన్ చెరు-విశాలభారతి:**

బిహెచ్ఈఎల్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీలో శనివారం పటాన్ చెరు నియోజకవర్గం బిఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రచారం నిర్వహించారు. యువకులు ఆయనకు భారీ ఎత్తున గజ మాలతో వాయిద్యాలతో పూల వర్షం మధ్య స్వాగతం పలికారు. అనంతరం యువ నాయకులు సంగ్రామ్, దండు విక్రమ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నుండి భారీ ఎత్తున యువకులు నీలం మధు ముదిరాజ్ సమక్షంలో బిఎస్పీ పార్టీలో చేరారు. వారిని నీలం మధు నీలి రంగు కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో యువతకి ఉన్న కష్టాలు తనకి తెలుసు అని చెప్పారు. తనకు మద్దతుగా నిలిచి గెలిపించాలని, యువకుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**శ్రీనివాస కళ్యాణంలో పాల్గొన్న నీలం మధు..**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కృష్ణ బృందావనం కాలనీ వాసులు నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి పటాన్ చెరు నియోజకవర్గం బిఎస్పి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు. స్వామి వారి ఆశీస్సులు తీసుకొని కాలనీ వాసులతో మాట్లాడారు. కాలనీలో ఉన్న సమస్యలన్నీ తనకి తెలుసు అని, గెలిచిన వెంటనే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని నీలం మధు ముదిరాజ్ చెప్పారు.








# కెసిఆర్ హయాంలో ఉద్యోగాలు రావు ఉపాధి లేదు

- కాంగ్రెస్ మ్యానిఫెస్టో అందరికు న్యాయం చేస్తుంది
- కోట నీలిమ

**సనత్ నగర్,విశాలభారతి:**

ఉద్యోగాల భర్తీ సహా ఉపాధి కల్పనలో విఫలమైన బారాస ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసగించిందని సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ క్యాలండర్ ను ముందే ప్రకటిస్తామని ఆమె వివరించారు.గతం లో ఇదే విధానంను విజయవంతంగా అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సనత్ నగర్ డివిజన్లోని ఎస్ ఆర్ టీ కాలనీలో డాక్టర్ కోటా నీలిమ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటా నీలిమ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూసి ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి మేనిఫెస్టో పెద్దపీట వేసిందని ప్రకటించారు. మేనిఫెస్టో కమిటీ సభ్యురాలిగా తన అనేక సూచనలను మేనిఫెస్టోలో తెలిపారు. నగరం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిపారు. రాంగోపాల్ పేట్ డివిజన్లో డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్, సురేష్, ఉషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా డాక్టర్ కోటా నీలిమ పాల్గొన్నారు. . తెల్ల రేషన్ కార్డు గల వ్యక్తులకు ఇంటి పన్నులలో రాహితి ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ జండా రాష్ట్రానికి అండ..

## గడప గడపకు ప్రచారంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ.వివేకానందకి మద్దతుగా శనివారం భౌరంపేట్ లోని త్రిపుర ల్యాండ్ మార్క్ 3 మరియు ప్రణీత్ ప్రణవ్ మీడోస్ కాలనీలలో భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గడప గడపకు కాలనీ వాసులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కాలనీల సంక్షేమ అభివృద్ధికి కేపీ.వివేకానంద ఎంతగానో తోడ్పాటును అందించారని తెలియజేసారు. మరో సారి కూడా కారు గుర్తుకు ఓట్ వేసి ఎమ్మెల్యే గా గెలిపించాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు కోదండ రాం రెడ్డి, రామకృష్ణ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాసి ప్రదీప్ రెడ్డి, అక్రమ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.







# బోయిన్ పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం భారీ ర్యాలీ

## మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఐదు వేల మందితో రోడ్ షో, ఒంటెలు,గుర్రాలు ర్యాలీ

**విశాల భారతి, హైదరాబాద్:**

కారు రావాలి సారు గెలువాలి అంటూ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది.కూకట్ పల్లి ఎంఎల్ఎ అభ్యర్థి మాధవరం కృష్ణా రావు గెలుపుకోసం భారీ ర్యాలీ ని చెప్పారు. స్థానిక ఓల్డ్ బోయిని పల్లి 119 కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో 5వేల బైక్ లుతో నియోజకవర్గం లోనే అతి పెద్ద ర్యాలీని చేపట్టి ప్రజల్లో నమ్మకం కల్పించారు. ప్రియదర్శిని హోటల్ నుండి రోడ్ షో ప్రారంభమై అలీ కాంప్లెక్స్ వాడు ఆఫీస్ మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ వన్ ముద్దమన్న ఇంటి నుండి హై టెన్షన్ రోడ్ కళింగ ఇంట్లో ఆర్ ఆర్ నగర్ హెచ్ ఎల్ పార్క్ గౌరీ నగర్ పీవి ఎంక్లేవ్ టీచర్స్ కాలనీ భవాని నగర్ ఎల్బీనగర్ గంగపుత్ర కాలనీ మందులు బస్తి కొయ్యబస్తీ అస్మత్ పెట్ ఎస్సీ బస్తి వడ్డెర బస్తి చెరువు కట్టు మీదుగా అంజయ్య నగర్ అబ్రార్ నగర్ స్టార్ కేఫ్ బడి మజీద్ మోడల్ మార్కెట్ అంబేద్కర్ స్టాచ్యూ రమ్య నర్సింగ్ హోమ్ పార్టీ ఆఫీస్ పాదయాత్ర నిర్వహించారు.

**కూకట్ పల్లి అభివృద్ధి మాధవరంతోనే..**

కూకట్ పల్లి నియోజకవర్గం బోయిన్ పల్లి డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇంటింటి ప్రచారం చేస్తూ స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఓటర్లను చైతన్యం చేశారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని, పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆకాశానంటేలా అభివృద్ధిచేసిందని కొనియాడారు. గులాబీ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం అభ్యర్థిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముచ్చటగా మూడోసారి గెలుపుతో పాటు అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక రాజా రెడ్డి కాలనీ,గౌరీ నగర్, సమతా నగర్ లో ఇంటింటా పాదయాత్ర చేసి కారు గుర్తుకు ఓటు వేసి కృష్ణారావును గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ,మరోవైపు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ,గులాబీ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుచున్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్ బిఆరెఎస్ సినియర్ నాయకులు కర్రే జంగయ్య మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు, బిఆరెఎస్ సినియర్ నాయకులుఏనుగుల తిరుపతి బోయిన్ పల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, కూకుట్ పల్లి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్ భాయ్, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్ భాయ్, జనరల్ సెక్రటరీ హరినాథ్ కూకుట్ పల్లి మార్కట్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ సభ్యులు మర్రి బాల్ రాజ్, బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ,లలిత మల్లేష్ యాదవ్ మట్టి శ్రీనివాస్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి జాంగిర్ కమల్ బాయ్ రాజేశ్వరి వాసు యాదవ్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో జోరుగా చేరికలు

- అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరిక
- ముచ్చటగా మూడోసారి గాంధీ గెలుపుకు కృషి చేస్తాం
- హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి కాంగ్రెస్ పార్టీలో నుంచి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ కు చెందిన సుమారు 200 మంది యువకులు శనివారం బిఆర్ఎస్ పార్టీలో స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు సమక్షంలో చేరారు. ఈమెరకు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు కార్పొరేటర్ శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని, సంక్షేమ ఫలాలను చూసి ప్రజల ఆకర్షితులై స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున వచ్చి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. తెలంగాణలో జరగనున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి



అరికెపూడి గాంధీని అఖండ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు.



## నందమూరి నగర్ లో పార్టీ కార్యాలయం ప్రారంభం...

హైదర్ నగర్ డివిజన్ లోని నందమూరి నగర్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు హాజరై బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నందమూరి నగర్ లో ఉన్న స్థానిక యువత పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే అరికెపూడి గారిని భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని నార్నే శ్రీనివాసరావు అన్నారు. ప్రచారంలో భాగంగా హైదర్ నగర్ డివిజన్లో గడప గడపకు వెళ్లి తలుపు తట్టిన బిఆర్ఎస్ పార్టీకి భారీ మద్దతు ఆదరణ లభిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవాధ్యక్షుడు దామోదర్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,సీనియర్ నాయకులు గుంజరి కృష్ణ ముదిరాజ్,దారు వెంకట్ రావు, ఏంఏ ఖదీర్,అష్రఫ్ బిన్ హదీ, హాబీబ్ భాషా,యాసిన్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.